**గవర్నర్ తమిళసైకి జాతర ఆహ్వానాన్ని అందజేసిన మంత్రి సీతక్క**



2 లో

నేటి దినపత్రిక

# సూర్య

www.suryatelugudaily.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ


శుక్రవారం | 9 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10



# పల్లెల్లో జోరుగా పంచాయతీలు

**పెద్దమనుషులకు బహు గిరాకి**

**డిపాజిట్లు లేందే పంచాయతీ తెగదు**



ఇనుగుర్తి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి మండలంలో చిన్న నాగారం చెట్ల ముప్పారం మీట్యా తండా అయ్యగారి పెల్లి వివిధ గ్రామాలు. తండాలలో శివార్లలోని గెట్టు పంచాయితీలు ఇతర పంచాయతీలు జోరుగా మిగతా 2లో..



# రేషన్ కార్డు ఉంటేనే ఉచిత కరెంట్?

**ఇంటింటికి వెళ్లి విద్యుత్ కనెక్షన్ల వివరాలు సేకరిస్తున్న ఏడిఈ శ్రీనివాసులు, ఏఈ అడ్డగట్ల ప్రమోద్**

మొగుళ్లపల్లి ఫిబ్రవరి 8 న్యూస్ మేజర్ న్యూస్ సూర్య: గృహలక్ష్మి పథకం లో భాగంగా నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ గ్యారంటీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నేపథ్యంలో మండలంలోని కరెంట్ వినియోగదారుల కనెక్షన్లన వివరాలను విద్యుత్ సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా సేకరిస్తున్నారు. ఈ తరుణంలో మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ సిబ్బంది ఇంటింటికి వెళ్లి కరెంటు రీడర్లు చేస్తూ..రేషన్ కార్డ్, ఆధార్ కార్డుతో విద్యుత్ కనెక్షన్ కు అనుసంధానం చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడిఈ శ్రీనివాసులు, ఏఈ అడ్డగట్ల ప్రమోద్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్‌లు రాజేందర్, కొమురయ్య, రఘు, స్పాట్ బిల్డర్స్ ప్రసాద్, రాజ్ కుమార్, అన్ మ్యానడ్స్ కిరణ్, నరేష్, అంజి, యుగంధర్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

---

ప్రభుత్వ స్థలాలను విక్రయించిన వారిపై

# కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



2 లో

మేడారం మహా జాతరను


# అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు, సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 8 ,మేజర్ న్యూస్: గిరిజన సాంప్రదాయాల ప్రకారం మేడారం మహా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం మేడారంలోని హరిత హోటల్ సమావేశ మందిరం లో మీడియా ప్రతి నిధులతో ' మీడియా ఇంటరాక్షన్ ' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భగా మిగతా 2లో..



# ప్రజాపాలన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి



## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

రేగొండ ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల ప్రజా పాలన దరఖాస్తులను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.దరఖాస్తుల వివరాలు ఆన్లైన్లో పొందు పరిచే ముందు అర్జీదారు ల ఆధార్, రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్లను ఒకటి రెండుసార్లు పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలని ,దరఖాస్తులో ఉన్న నెంబర్ లు,నమోదు చేసిన నెంబర్ లు సరిగా ఉన్నాయో లేదో డేటా ఎంట్రీ ఆపరేటర్లు సరి చూడాలన్నారు.ఒక్క నెంబర్ తప్పుగా నమోదు చేసిన లబ్ధిదారులు 6 గ్యారంటీల పథకాలకు అనర్హులుగా ఉండిపోతారని తెలిపారు. దరఖాస్తుదారులు ఎవరైనా తప్పుడు నివేదికలు ఇస్తే మొబైల్ ఫోన్ ద్వారా సరైన సమాచారాన్ని సేకరించాలని లేనియెడల నేరుగా అర్జీదారుల ఇంటికి వెళ్లి సంక్షిప్త సమాచారాన్ని సేకరించి ఆన్లైన్లో పొందుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, తాహాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను విక్రయించిన వారిపై కఠిన చర్యలు



మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 8,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వం వివిధ అభివృద్ధి పథకాల క్రింద అర్హులైన వారిని గుర్తించి అందజేసిన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రతీక్ జైన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గార్ల, బయ్యారం మండలాలలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణం స్పందిస్తూ పరిష్కరించాల న్నారు.వివిధ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన భూమిని విక్రయించిన ఆక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా కోర్టు ద్వారా పరిష్కారం అయిన గిరిజన రైతుల భూముల వివరాలను రెవెన్యూ రికార్డులో నమోదు చేయాలన్నారు. తద్వారా రైతు బంధు, రైతు బీమా పథకాలు పొందేందుకు అర్హత ఉంటుందన్నారు.ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు ఎర్రయ్య, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, గార్ల, బయ్యారం తాసిల్దార్లు స్వాతి బిందు, ఇమ్మానియేల్, ఎంపీడీవోలు రవీందర్,సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో జోరుగా పంచాయతీలు



మొదటి పేజీ తరువాయి..

సాగుతున్నాయి. పంచాయతీకి వచ్చే పెద్దమనుషులు 20 వేల నుండి లక్ష రూపాయల వరకు డిపాజిట్ పెట్టి బహిరంగంగా పంచాయతీలు నిర్వహిస్తున్నారు పెద్ద మనుషులు పబ్బం గడపడం కోసం ఒకే రోజు తీర్పు చెప్పవలసి ఉన్నా దానిని మూడు నాలుగు సార్లు వాయిదా వేస్తూ డిపాజిట్ డబ్బుల లో నుంచి రోజుకు కొన్ని డబ్బులు తీస్తూ వారు పంచుకుంటూ మిగిలిన డబ్బులను మద్యం దుకాణాలలో మద్యం సేవిస్తూ పంచాయతీ దారుల నుండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. పలుపార్టీ నేతల కనుసన్నల్లో ఈ పంచాయతీ లు అన్నీ జరుగుతున్నాయ. కొంతమంది పెద్ద మనుషులు ఇప్పటికీ పంచాయతీ తెగిన డిపాజిట్లు ఇవ్వకుండా సొంత పనులకు వాడుకున్నారని ఫిర్యాదుదారులు వాపోతున్నారు. ఇక గట్టు పంచాయతీ అయితే ఫిర్యాదు దారులను ఒక ఆట ఆడుకుంటున్నారు భూముల రేట్లు పెరగడంతో పెద్ద మనుషులు పర్సంటేజ్ మాట్లాడుకుంటూ తగిన పర్సంటేజ్ ఇస్తేనే మీ వైపు పంచాయతీ మాట్లాడదామంటే ఫిర్యాది దారులతో తెలియజేస్తున్నారు. ఇక విడాకుల పంచాయితీల అయితే అమ్మాయి కి ఇచ్చే మరణాన్ని తగ్గించి అబ్బాయి వైపు కమిషన్ తీసుకొని అమ్మాయి ఇచ్చే పెట్టుపోతలు తిరిగి ఇచ్చే క్రమంలో వాటిని తగ్గించి అబ్బాయి వైపు కమిషన్ తీసుకుంటున్నారని తల్లిదండ్రులు చాలామంది ఆరోపిస్తున్నారు. ఇదంతా జరుగుతున్న కనీసం ఎవరు పట్టించుకోకపోవడం అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గవర్నర్ తమిళిసైకి జాతర ఆహ్వానాన్ని అందజేసిన మంత్రి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్) : ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతరగా పేరు దక్కించుకున్న మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర ఈనెల 21 నుండి 24 వరకు జరుగుతుంది. కోట్ల మంది భక్తులు తమ ఇలవేల్పులైన సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని తరించిపోతారు. అయితే సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరకు రావాలంటే రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క గురువారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్టేట్ ఫెస్టివల్ అయిన మేడారం జాతరకు రావాలంటే ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి పైడాకుల అశోక్ పాల్గొన్నారు.

## మేడారం మహా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర లో గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా రద్దీ ప్రాంతాలలో గిరిజన ప్రత్యేక పెయింటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతరలో నిరంతరం పారిశుద్ధ్య పనుల కోసం నాలుగు వేల మంది పారిశుద్ధ్య కార్మికులను అందుబాటులో ఉంచామని అన్నారు. వీరితో పాటు ఐటిసి, సింగరేణి, సంస్థల ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక యంత్రాల ద్వారా కూడా పారిశుద్ధ్య పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. యానిమల్ కంపోజ్ , టాయిలెట్ వేస్టేజ్ ప్రాసెసింగ్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, జాతరలో వేస్టేజ్ గల్ఫర్స్ సంఖ్య పెంచామని అన్నారు.ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో 14 క్లస్టర్, 279 యూనిట్స్ ద్వారా 5,532 టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా 230 కొత్త బోర్ వెల్స్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జంపన్న వాగు లోతట్టు ప్రాంతాలలో, రద్దీ ప్రదేశాలలో గజ ఈతగాలను ఏర్పాటు చేశామని, జాతర సమయంలో 14 - 16 తేదీన లక్నవరం సరస్సు నుంచి నీటిని విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.జాతరకు వచ్చే భక్తులకు వైద్యశాఖ నుంచి 30 ప్రత్యేక హెల్త్ క్యాంప్స్ అంబులెన్స్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. ఆర్టీసీ మహిళ సిబ్బందికి టికెట్ కౌంటర్స్ వద్ద ప్రత్యేక వసతి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జాతరకు వచ్చే భక్తులకు 6000 బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జాతరలో 14 వేల మంది పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరలో ప్రత్యేక ప్రణాళికల ద్వారా ట్రాఫిక్ , క్రైమ్ , భక్తుల రద్దీ కంట్రోల్ చేయడం జరుగుతుందని అన్నారు. వనదేవతలను తీసుకొచ్చే సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని రోప్ పార్టీ ద్వారా దేవతల ప్రతిష్టకు భంగం కలగకుండా క్రౌడ్ కంట్రోల్ చేయడానికి ప్రత్యేక టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.జాతరలో 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలిస్తామని, వీఐపీ , వీవీఐపీ ల దర్శనం వల్ల సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూస్తామని చెప్పారు. జాతరకు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిషెట్టి సంకీర్త్ , దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డుచింతలపల్లి గ్రామ పంచాయతీను సందర్శించిన కలెక్టర్



వరంగల్, జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లాగీసుకొండ మండలంలోని బొడ్డుచింతలపల్లి గ్రామ పంచాయతీను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను ఆమె పరిశీలించారు. గ్రామంలో నర్సరీ, పల్లెప కృతి వనం, క్రీమిటోరియం, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. 2024-25 గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను, నిర్వహిస్తున్న నర్సరీను పరిశీలించి త్వరితంగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక పారి శుధ్య పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. గ్రామంలో గల వైకుంఠధా మం, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్ లను కలెక్టర్ పరిశీలించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామంలోని అన్ని ఇళ్లకు స్వచ్ఛ మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని, మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మాండల ప్రత్యేక అధికారి , ఎంపిడిఓ, ఎంపిఓ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పోరిక రాహుల్

## అభినందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం



భూపాలపల్లి రూరల్ ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పోరిక రాహుల్ ఎంపికైనట్లు బాగిర్తిపేట ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు సూదం సాంబ మూర్తి గురువారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో ఈనెల 13 నుంచి 18 వరకు జరగబోయే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 16 షార్ట్ పుట్ విభాగంలో పాఠశాల పదవ తరగతి విద్యార్థి పోరిక రాహుల్ ఎంపికయ్యాడని హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు రేవూరి అనిత రెడ్డి మాట్లాడుతూ క్రీడ లు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని అదే విధంగా క్రీడల ద్వారా వచ్చే సర్టిఫికెట్లు భవిష్యత్తు ప్రయోజనాలకు ఉపయోగపడతా యని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ ఓనపాకల రాజయ్య పాఠశాల ఉపాధ్యాయులు కొండ శ్రీనివాస్ లెక్కల ఇంద్రసేనారెడ్డి వేల్పుల రాజు సంపతి భాగ్యలక్ష్మి అబ్బోజు అనురాధ సుధామల్ల మురళి వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు సూదం సాంబమూర్తి, రఘు పోరిక రాహుల్ కు అభినందనలు తెలిపారు

# గ్రామపంచాయతీలు వెల వెల..!

## స్పెషల్ ఆఫీసర్లు రారు..సిబ్బంది ఉండరు

మొగుళ్లపల్లి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ సూర్య: గత జనవరి నెల 31 తో గ్రామపంచాయతీ సర్పంచుల పాలన కాలం గడువు ముగిసిపోయింది. దీంతో ప్రత్యేక అధికారులను ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించారు. ఈ క్రమంలో స్పెషల్ ఆఫీసర్లు కాని రావడం లేదు. గ్రామపంచాయతీ సిబ్బంది కూడా ఉండడం లేదు. దీంతో మొగుళ్ళపల్లి మండలంలోని గ్రామపంచాయతీలు అన్ని వెల వెల బోతున్నాయి. గతంలో పనిచేసిన సర్పంచ్ లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అవస్థలను ఎదుర్కొంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మారినప్పటికీ సర్పంచుల దౌర్భాగ్య పరిస్థితి నేటికీ మిగిలే ఉంది.

# కోట గుళ్ళు గోశాల గోమాతలకు దాన వితరణ



గణపురం ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన ఉషా ఎలక్ట్రికల్ నిర్వాహకులు సుంకరి రమేష్ భార్గవి దంపతులు వారి కుమారుడు అశ్విన్ తేజ్ జన్మదిన సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాలకు దాన బస్తాలను అందజేసిన రమేష్ భార్గవి దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది

# మొగుళ్లపల్లి పీహెచ్సీలో ఏడు పోస్టుల ఖాళీలు

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ సూర్య: మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మహిళా సూపర్వైజర్ పోస్టులు రెండు, మేల్ సూపర్వైజర్ పోస్ట్ ఒకటి, మేల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులు మూడు, స్టాఫ్ నర్స్ పోస్ట్ ఒకటి ఖాళీలుగా ఉన్నాయి. ఈ కాళీ పోస్టులను భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కాలంగా ప్రబలుతున్న నూతన వైరల్ ప్రభావం ప్రభం జిస్తున్న తరుణంలో జనం జడుసుకుంటున్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించాలని జనం కోరుతున్నారు. ప్రస్తుత పరిస్థితిలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొగుళ్లపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ప్రజా సమస్యలను తీర్చిదిద్దాలని కోరుతున్నారు




# ఆపదలో ఆదుకుందాం మానవత్వం చాటుకుందాం

## మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్

ఖిలా వరంగల్, ఫిబ్రవరి 08,(మేజర్ న్యూస్ సూర్య): రంగ సాయిపేట,నాయుడు పెట్రోల్ పంపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖిలా వరంగల్ మధ్యకోటకు చెందిన శ్రీకాంత్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఎదురుగా పరిగెత్తుకుంటూ వస్తున్న మతిస్థిమితం లేని వ్యక్తిని తప్పించబోయి ద్విచక్ర వాహనం నుండి కిందపడడంతో ఈ ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న శ్రీకాంత్ కుటుంబ సభ్యులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో హుటాహుటిన ము లుగు రోడ్డు లో గల ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.గాయపడిన శ్రీకాంత్ కి శస్త్ర చికిత్స నిమిత్తం 6 నుంచి 7 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలియజేశారు. నిరుపేద కుటుంబం అయినందున తమకు ఆర్థిక సహాయం అందవలసిందిగా క్షతగాత్రుడి సోదరుడు రా జేందర్ బంధుమిత్రులను ఆర్థిక సహాయం చేయాలని సామా జిక మాధ్యమాల ద్వారా కోరాడు. దీంతో మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆసుపత్రికి వెళ్లి పరమార్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు .ఈ సందర్భంగా మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు

# కాంగ్రెస్ పార్టీకి వెన్నుపూసగా లింగారావు!

## పార్టీ ఉనికి లేనప్పుడే సింగిల్ విండో చైర్మన్గా



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ సూర్య: మొ గుళ్లపల్లి మండలం రంగా పురం గ్రామానికి చెందిన పోలినేని లింగారావు కాం గ్రెస్ పార్టీకి వెన్నుపూసగా వ్యవహరించారు.

మండలంలో పార్టీ ఉనికి లేనప్పుడు పిఎసిఎస్ చైర్మన్ గా తొమ్మిది సంవత్సరాలు కొనసాగారు. ఎన్ ఎస్ యు ఐ తో రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఆయన డిగ్రీలో వివిధ పదవులను చేపట్టారు. ఎన్ ఎస్ యు ఐ లో జిల్లా కార్యదర్శిగా పనిచేసిన ఆయన ఆ తర్వాత యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా పని చేశారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీ మెంబర్ గా, జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. ఆ సమయంలోనే మొగుళ్ళపల్లి సింగిల్ విండో చైర్మన్ గా పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ క్రమంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి క్రాఫ్ లోన్స్, సబ్సిడీ ఎరువులను అందజేసి రైతాంగానికి తోడ్పడ్డారు. 9 సంవత్సరాల కాలంలో ఆయన రైతుల మన్ననలు పొందడం గమనార్హం. ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం మండలంలోని ముఖ్యలను కలిసి విజయ బావుటాను ఎగురవేశారు.

# కేరళ వామపక్ష ప్రభుత్వం పై మోడీ సర్కార్ వివక్షత చూపొద్దు



### సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అంబేద్కర్ సెంటర్‌లో ర్యాలీ

భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ సూర్య:కేరళ వామపక్ష ప్రభుత్వం పై మోడీ సర్కార్ వివక్షత చూపొద్దని మోడీ సర్కార్ ను గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మోడీ సర్కార్కు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో విపక్ష రాష్ట్రాల మీద కక్ష సాధింపు చర్యలు వివక్షత ప్రదర్శిస్తుందని ఈడీలు సిబిఐ ఐటి లను ఉపయోగించి అనేకమంది మీద అక్రమ కేసులు పెట్టి లొంగదీసుకుంటుందని బిజెపి సర్కారు. ప్రపంచంలోనే అవినీతి లేని పాలన సాగిస్తున్న కేరళ రాష్ట్రాన్ని లొంగదీసుకోవడం కోసం అనేక రకాల కుటిలయత్నాలను ప్రయత్నిస్తుందన్నారు.

అందులో భాగంగానే కేరళ రాష్ట్రానికి రావలసిన వాటాలను ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రమేష్,గడప శేఖర్, మహేందర్, నరేష్ ,విజయ లక్ష్మి, శ్రీలత,గీత,రజిత,లక్ష్మయ్య, శంకర్, రజిని, సత్యనారాయణ, ఆదిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం సర్వేలో ట్రైనీ కలెక్టర్



ఆత్మకూరు ఫిబ్రవరి 08,(సూర్య న్యూస్): మండలం లో మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికీ తిరిగి చేస్తున్న సర్వే తీరును ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా గురువారం ఆత్మకూరు, పెద్దా పూర్ గ్రామాల్లో పరిశీలించారు. గతం లో అభయ హస్తం దరఖాస్తు అంద చేసినపుడు ఫారం లో గ్యాస్ కనెక్షన్ ఏజెన్సీ, వినియోగదారుని నంబర్ లు సరిగా రాయకపోవడం వల్ల వాటిని ఈ సర్వే లో సరి చేస్తున్నామని ట్రైనీ కలెక్టర్ తెలిపారు. సర్వే లో రేషన్ ,ఆధార్ కార్డులను, వినియోగదారుని నంబర్ లు సరిగ్గా వున్నాయో లేదో చూడాలని ట్రైనీ కలెక్టర్ తెలిపారు. ఎంపిడివో ఎం శ్రీనివాస్ రెడ్డి, ఎంపివో చేతన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు యాదగిరి,రవి, వి. ఓ .లుశ్రీ విద్య,జయ పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌పై నిప్పులు

### కాంగ్రెస్ నాయకులుబైరు వెంకటేశ్వర్లు



ఇనుగుర్తి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ ( సూర్య): ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బైరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు బల్కా సుమన్ వ్యాఖ్యలను ఖండిస్తు మీడియాతో మాట్లాడుతుఅరె బాల్క సుమన్ గా నువ్వు ఒక చెప్పు చూపిస్తే పది చెప్పులతో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని,అదే చెప్పులతో నీ మెడలో వేసి ఊరేగిస్తామని ఇటువంటి చిల్లర రాజకీయాలు చేయటం మానుకోవాలనిరేవంత్ రెడ్డి నీ విమర్శించే స్థాయి నీకు లేదు ఆ స్థాయి నిది కాదు. నీవు రాజకీయ వ్యభిచారి, బిచ్చగాడివి, దొంగవు పెద్ద లుచ్చవు సీఎం రేవంత్ రెడ్డి పై నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేదంటే నీకు రాజకీయ భవిష్యత్తు ఉండదని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు బిల్లు పాస్ అయ్యే సమయంలో కెసిఆర్ లేడు.తల్లి శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వకుంటే మీ బ్రతుకులు ఏ మిటో తెలుసుకోవాలని గుర్తు చేశారు... ఆతీ త్వరలో నువ్వు జైలు కు జైలు పోవటం ఖాయం. ఖబర్దార్ బాల్క సుమన్ నోరు అదుపు లో పెట్టుకుని మాట్లాడు.. లేకపోతే నీ నాలుక కోసేస్తాం అని బేశరతుగా ముఖ్య మంత్రి కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఆగ్రోస్ ఏజెన్సీస్ నుప్రారంభించిన తహసిల్దార్ ఏవో



నెల్లికుదురు ఫిబ్రవరి 8మేజర్ న్యూస్(సూర్య): మండల ప్రజలునాణ్యమైన సేవలు శివ సాయి ఏజెన్సీస్ ద్వారా అందుకోవాలని తహసిల్దార్ కొడిచింతల రాజు అన్నారు.గురువారం మండల కేంద్రంలో తహసిల్దార్ కొడిచింతల రాజు,అగ్రికల్చర్ ఏవో నెలకుర్తి రవీందర్ రెడ్డి తోకలిసిప్రముఖ పురోహితులుకపిలవాయి నాచి శర్మవేద మంత్ర ఉత్సవాలతోనిర్వాహకులు పెరుమాళ్ళ శంకర్ ఆగ్రోఏజెన్సీస్, సీడ్స్, ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాపును ప్రారంభించారు. నాణ్యమయిన ఎరువులను, విత్తనాలనుప్రజలకు అందించాలని అన్నారు. వైస్ఎంపీపీ జెల్లవెంకటేశ్వర్లు,ప్రముఖ వ్యాపారవేత్త వేముల బాబ్జి, తొర్రూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జిలకర యాదాద్రి,బ్రాహ్మణ కొత్త పెల్లి వార్డు సభ్యులుపెరుమాండ్ల శ్రీధర్,కోల బిక్షం,కాంగ్రెస్ ఎస్సీ మండల అధ్యక్షులుజెల్ల యాకన్న,తదితరులు ఉన్నారు.



## కడుపులో నులిపురుగులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### తొర్రూర్ ఆర్డీఓ నర్సింగరావు

మరిపెడ,ఫిబ్రవరి 8,మేజర్ న్యూస్(సూర్య):కడుపులో నులిపురుగులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తొర్రూర్ ఆర్డీవో నర్సింగరావు అన్నారు. మరిపెడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం లో భాగంగా నులిపురుగుల నిర్మూలన పై డాక్టర్ మానస ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీ టీచర్లకు ఫిబ్రవరి 12 న జరిగే కార్యక్రమం పై గురువారం అవగాహనా కార్యక్రమం మరిపెడ మున్సిపాలిటీ లో ఏర్పాటు చేశారు. తొర్రూర్ ఆర్డీఓ మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 1-19 సంవత్సరాలు ఉన్నా మంది పిల్లలకు ఆల్బెండజోలు టాబ్లెట్ అందించనున్నట్లు తెలిపారు. నులిపురుగులు ఉన్నా పిల్లలు తరుచుగా కడుపు నొప్పి చెప్పడం, ఆకలి మందగించడం, చదువు పై శ్రద్ధ తగ్గడం,రక్త హీనత, బరువు తగ్గడం,ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సైదులు, మున్సిపాలిటీ కమీషనర్ ఏ.రాజు,హెల్త్ సూపర్ వైజర్ కృష్ణ, సుదర్శన్,మున్సిపల్ సిబ్బంది ఏఎన్ఎం లు, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



గూడూరు ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య ): మండల కేంద్రంలోనీ పరిధిలోని టీచర్స్ కాలనీకి చెందిన యువ నాయకుడు జన్ను రాజు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబానికి గురువారం రోజున జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, శ్రీ డా,ఏపూరి రవీందర్ రెడ్డి కలిసి వారికి మనోధైర్యాన్ని ఇస్తూ.ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని భరోసా ఇస్తూ. తక్షణ ఆర్థిక సహాయకంగా రూ. 10,000/- లను అందజేశారు. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు పేసరి శివ, గూడూరు వార్డు సభ్యులు హెచ్చు శివహెచ్చు మనోజ్, సప్పట్ల రాము, జన్నూ నర్సయ్య, జన్ను సారయ్య, జెరిపోతుల సాంబయ్య, పోలేపాక వెంకట్రామన్ నర్సు, అయోధ్య, జన్ను శ్రీను కార్యకర్తలు, నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు

## బావుల్లో పేలుతున్న మందుపాతరలు

### అన్ లైసెన్సుడు ట్రాక్టర్ల వీరంగం

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ సూర్య: మొగుళ్లపల్లి మండలంలో అన్ లైసెన్సుడు మందు పాతరల కొనసాగింపు విచ్చలవిడిగా సాగుతుంది. క్రషర్ ట్రాక్టర్ల ద్వారా బావుల్లో పూసల బాంబులు అమర్చి పేలుళ్లకు పాల్పడుతున్నారు. వారికి ఎలాంటి అనుమతులు లేకుండానే యతేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సమీప గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ఈ పేలుళ్ల క్రమంలో ఇండ్లపై కూడా రాళ్లు వచ్చి పడుతున్నాయని వారు చెప్తున్నారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మానుకోట పోలీసులు... అభినందించి రివార్డులు అందించిన అడిషనల్ ఎస్పి జె.చెన్నయ్య

మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ (సూర్య): అంతరాష్ట్ర దొంగల ముఠా ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ చెన్నయ్య తెలిపారు. గురువారం విలేకరుల ముందు నిందితులను చూపి ఆయన మాట్లాడారు. గురువారం మానుకోట రూరల్ సిఐ సత్యనారాయణ, టౌన్ పోలీస్ స్టేషన్ ఇంచార్జి బి. రమేష్, మహబూబాబాద్ టౌన్ ఎస్సై టి.రామారావు సిబ్బందితో పట్టణంలోని వివేకానంద సెంటర్ వద్ద వెహికల్ చెకింగ్ చేయు చుండగా ఒక పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు అనుమాన స్పదంగా వస్తుండగా వారిని పట్టుకొని బండి కాగితాలు అడుగగా వారి వద్ద ఎలాంటి బండి కాగితాలు లేకపోవడంతో అనుమానంతో వారిని విచారించగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కీ చెందిన పొన్నాల శివశంకర్, మహబూబాబాద్ జిల్లా అనంతారం గ్రామానికి చెందిన ఎడ్ల సుమన్ వీరు ఇరువురు మరియు కన్నా రేణుక తో కలిసి గతకొద్ది రోజుల నుండి కొత్తగూడెం,మహబూబాబాద్ మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో పలు దొంగతనాలు చేసి వాటిని



వరంగల్ లో అమ్ముకు రావడానికి దొంగతనం చేసిన పల్సర్ బండిపై





పోతున్నట్లు వారు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 5 కేసులకు సంబందించిన 12తులాల బంగారం,53 తులాల వెండి,పల్సర్ బైక్ నెంబర్ టీఎస్28డి0251మొత్తం విలువ సుమారుగా 5,60,000/-ప్రాపర్టీ ని స్వాదీనపర్చుకున్నట్లు తెలిపారు.కన్నా రేణుక,దాసరి జంపయ్య లు పరారీలో ఉన్నారు.తాగుడుకు, చెడు అలవాట్లకు అలవాటు పడి జల్సాలు తీర్చుకోవడానికి పందిరి వెంకటేశ్వర్లు, ప్రశాంత్, రమేష్, తిరుపతిరావు, దాసరి జంపయ్య, శివకృష్ణ లతో కలిసి ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, హైదరాబాద్, నెల్లూరు ప్రాంతాలలో పలు దొంగతనాలు చేసినాడు.ఈ క్రమంలో కన్నా రేణుక, ఎడ్ల సంధ్య లు పరిచయం కాగా వారిద్దరితో ఒకరికి తెలవకుండా మరొకరితో కలుస్తూ ఉండేవాడు.కన్నా రేణుకను తీసుకొని మహబూబాబాద్ కు వచ్చి బస్టాండ్ దగ్గర ఒక రూమ్ కిరాయికి తీసుకొని ఉంటూ రామచంద్రాపురం కాలనీ లో ఒక దొంగతనం చేసినాడు.ఆ తరువాత రూమ్ ఖాళీ చేసి ఈదులపుసపల్లి లో ఒక ఇల్లును కిరాయికి తీసుకొని అక్కడ రేణుక తో కలిసి ఇంటి ఎదురుగా ఉన్న ఇంటిలో దొంగతనం చేసినారు.ఆ తరువాత మహబూబాబాద్ లోని నందన గార్డెన్ దగ్గరలోని గోపాలపురం లో ఒక ఇంటిలో దొంగతనం చేసి వారిలో కొన్ని కేసముద్రం లోని ముత్తూట్ ఫిన్ కార్ప్ మరియు మహబూబాబాద్ ముతూట్ ఫైనాన్స్ లో కుదువపెట్టి డబ్బులు తీసుకొని వారి ఖర్చులకు వాడుకున్నారు. ఈ క్రమంలో ఎడ్ల సంధ్యకు గర్భవతి కావడంతో ఆమెను పెండ్లి చేసుకున్నాడు.ఆ తరువాత హౌసింగ్ బోర్డు కాలోనీలో ఒక ఇంటిలో శివ శంకర్ ఎడ్ల సంధ్య కు వరుసకు తమ్ముడైన ఎడ్ల సుమన్ తో కలిసి ఒక దొంగతనం చేసినాడు. మళ్ళీ కొత్తగూడెం వెళ్లి అక్కడ ఒక బండి దొంగిలించుకొని దానిపై ఈ రోజు దొంగిలించిన బంగారు,వెండి వస్తువులను వరంగల్ లో అమ్ముటకు పోతుంటే పట్టుకున్నారు.ఈ కేసులలో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న బి.రమేష్, మహబూబాబాద్ రూరల్ సిఐ మరియు వారి పోలీస్ సిబ్బందిని రివార్డ్ లతో అభినందించారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ఇన్స్పైర్ ప్రాజెక్ట్

## కేవలం రూ. 300 ఖర్చుతో గాయపడిన చేతి కొరకు వినూత్న పరికరం తయారి




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అందె స్పందన, గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు సహకారంతో రూపొందించిన ఇన్నోవేటివ్ హాండ్ రెస్ట్ ఫర్ ఫ్రాక్చర్ హాండ్ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది .జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ వరంగల్ జిల్లా స్థాయిలో పోటీపడిన ప్రాజెక్టుల నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల వివరాలను ప్రకటించారని కేంద్ర ఇన్నోవేటివ్ ఫౌండేషన్ ప్రతినిధులు జడ్జీలుగా వ్యవహరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. జయ గురువారం తెలిపారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన ప్రాజెక్టును ఎంపిక చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి అందె స్పందన, గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు, ఎగ్జిబిట్ తయారికి సహకరించిన ఉపాధ్యాయులు జన్నపురెడ్డి ఉమారాణి, పర్వత రమణారావు, జి.సుందర్, కె.మోహన్ రావులను అభినందించారు. ఎగ్జిబిట్ ను మరింత మెరుగ్గా రూపొందించి జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సహపాఠ్య కార్యక్రమాలలో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లడం అభినందనీయమని ప్రశంసించారు. కేవలం రూ. 300 ఖర్చుతో అందుబాటులో ఉన్న సామాగ్రితో గాయపడిన చేయికి తగిన సౌకర్యం ఉండేలా ప్రాజెక్టును రూపొందించామని గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు తెలిపారు. ఈ వినూత్నమైన హాండ్ రెస్ట్ ను సులభంగా ఎవరైనా ఉపయోగించుకోవచ్చని బాధను తగ్గిస్తుందని రకరకాల ఎత్తులలో దీనిని వాడుకోవచ్చని సులభంగా దీనిని ఆపరేట్ చేయవచ్చని వయోవృద్ధులకు సౌకర్యవంతమైనదని తెలిపారు. ఉపాధ్యా యులు జె.ఉమారాణి, పి.రమణా రావు, జి. సుందర్, కె. మోహన్ రావు సహకారంతో మూడు రకాల పరికరాలను తయారు చేసి అందులో నుండి ఉత్తమమైన దానిని ఇన్స్పైర్ పోటీల కోసం ఎంపిక చేసామన్నారు. రాష్ట్రస్థాయిలో మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చేలా ఈ ప్రాజెక్టును తోటి ఉపాధ్యాయులు ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సివి రామన్ సైన్స్ క్లబ్ విద్యార్థుల సహకారంతో మెరుగు పరుస్తామని బాలాజీ రావు తెలిపారు.చేతికి గాయాలైన చాలామందిని చూసి ఈ ప్రాజెక్టు ఐడియా వచ్చిందని ఎంపికైన విద్యార్థి అందె స్పందన తెలిపింది. ఉపాధ్యాయుల సహకారంతో పరికరాన్ని తయారు చేశామని తెలిపింది. ప్రధానోపాధ్యాయురాలు జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, కె.సంతోష్ కుమార్, ఉదయ్ కుమార్, వి.మమత, సిహెచ్ మాధవి, కె.మాధవి, జి. సుందర్, టి.మురళి, పిఈటి రవీందర్, కె.మోహన్ రావు, ఓ.కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.





# వైద్య సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలి




గార్ల ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రం లోని సిహెచ్ సి కు వర్క్ అర్డర్ పై వచ్చి గత కొన్ని సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తున్న వైద్యులు వైద్య సిబ్బందిని ప్రభుత్వం జిల్లా ఆసుపత్రి కి అనుసంధానం చేయడాన్ని నిరసిస్తూ హాస్పిటల్ ఎదుట సిపిఎం ప్రజా సంఘాల అధ్వర్యంలో గురువారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో సుమారుగా 50 వేలకు పైగా ఉన్న జనాభా ను దృష్టి లో ఉంచుకుని ఆస్పత్రి లో గైనకాలజీ పిడియాట్రిక్ ఆర్థో స్కిన్ చెస్ట్ ఈ ఎన్ టి కిడ్నీ గుండె తదితర చికిత్సలకు ప్రత్యేక వైద్యులను సరిపడ సిబ్బందిని నియమించాలని 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ అందోళన లో సిపిఎం నాయకులు ఇమ్మడి గోవింద్ లోకేశ్వరావు ఉపేందర్ రెడ్డి నాగేంద్ర పవన్ కుమార్ వీరభద్రం మల్లయ్య రమేష్ సర్వర్ కోటయ్య తదితరులు ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు టీప్రైడ్ రుణాల రాయితీ మంజూరు



మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి,8,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో టీప్రైడ్ రుణాల రాయితీని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంజూరు చేశారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో టీ ప్రైడ్ ద్వారా ఎస్టీలకు 15 యూనిట్లు, ఎస్సీలకు 2 యూనిట్లకు మొత్తంగా 17 యూనిట్లకు రాయితీని మంజూరు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధి పెంచేందుకు యూనిట్లు దోహదపడతాయని లబ్ధిదారులు తప్పనిసరిగా వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఎస్టీ క్యాటగిరీలో 15 యూనిట్లకు గాను 43 లక్షల 39వేల 698 రూపాయలు కాగా ఎస్సీ కేటగిరి లో రెండు యూనిట్లుకు 5,34,718 రూపాయలు మొత్తంగా 48 లక్షల 74 వేల 416 రాయితీని అందించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ అధికారి సత్యనారాయణ, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎర్రయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణమూర్తి, ఆర్టిఏ వెంకన్న, సబ్ రిజిస్టర్ తస్లిమా, వరంగల్ పరిశ్రమల శాఖ యుడిసి రమణ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి 1లక్ష 10వేల ఆదాయం

**పరకాల ఎక్సైజ్ సిఐ కె. జగన్నాధరావు**



పరకాల, ఫిబ్రవరి 08, సూర్య న్యూస్ : పరకాల ఎక్సైజ్ పరిధిలో వివిధ కేసులో సీజ్ చేసినటువంటి వాహనాలను గురువారం పరకాల ఎక్సైజ్ కార్యాలయంలో వేలం నిర్వహించగా 1లక్ష 10 వేల ఆదాయం వచ్చినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ కె. జగన్నాధరావు తెలిపారు. డిపి అండ్ ఈఓ ఆర్. లక్ష్మణ్ నాయక్ సమక్షంలో వాహనాలకు వేలం నిర్వహించగా 10 వాహనాలకు ప్రభుత్వం నిర్ణయించిన ధర 46 వేల 500 కాగా వేలము ద్వారా జిఎస్టి కలుపుకొని 1లక్ష 10 వేల ఆదాయం వచ్చినట్లు చెప్పారు. గ్రోత్ 136 శాతం సమకూరినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ కె. జగన్నాధరావు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ఎన్. పద్మ, సిబ్బంది లక్ష్మాణాచారి , సమ్మయ్య, రవిందర్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి

# ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



### అర్జీదారులు తప్పుడు నివేదిక సమర్పిస్తే సరిచూసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

గణపురం/రేగొండ ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల ప్రజాపాలన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.గురువారం జిల్లాలోని గణపురం, రేగొండ మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో అర్జీదారులదరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.అర్జీదారులు ఆధార్ రేషన్ కార్డ్ ,గ్యాస్ కనెక్షన్ నెంబర్ లను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి ఆన్ లైన్ లో పొందుపరిచిన వివరాలు ధరఖాస్తులో ఉన్న నెంబర్లను బేరుజు వేసుకోవాలన ఒక వేళ డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఒక నెంబర్ తప్పుగా నమోదు చేసినా చాలా మంది ఆరు గ్యారెంటీల పథకాలకు అనర్హులుగా ఉండి పోతారని ఒక అప్లికేషన్ ఫారంను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు తప్పుడు నివేదిక ఇచ్చినట్లైతే మొబైల్ ఫాన్ ద్వారా సరైన సమాచారాన్ని సేకరించాలని లేని యెడల నేరుగా అర్జీదారుల



ఇంటికి వెళ్లి సంక్షిప్తసమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గణపురం మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం,ఎం పి డి ఓ అరుంధతి, తహసిల్దార్ మురళీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

### ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఈసంపెల్లి బాబు

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరుగు గ్రామీణ బందును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్యలు పిలుపునిచ్చారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అబ్బదాసి అశోక్ అధ్యక్షతన జరిగిన కార్మిక కర్షక మండల సదస్సులో వారు ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో అనుసరించిన విధానాల మూలంగా దేశం దివాలా తీసిందన్నారు. ప్రజల సంపద అంబానీ, అధాని వంటి కార్పొరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్ట బెట్టిందన్నారు. ఏ ప్రభుత్వం వేయని విధంగ ఆహార వస్తువుల పై జిఎస్టి విదించి నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజల పై భారాలు మోపిందని విమర్శించారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెలో బాగంగా గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బిల్లా భూపాల్ రెడ్డి, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అబ్బదాసి అశోక్, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలి

## సేంద్రియ వ్యవసాయాన్ని ఆచరించాలి

## పియు మేనేజర్ హిమా వర్షిని

పర్వతగిరి, ఫిబ్రవరి 8, సూర్య న్యూస్: భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని, ఈటిఎల్ ఆధారంగానే పురుగు మందుల పిచికారి చేయాలని పియు మేనేజర్ హిమా వర్షిని అన్నారు. గురువారం డబ్లూ డబ్ల్యూఎఫ్ బిసిఐ హెచ్అండ్ ఎం ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సికె తండా గ్రామంలో బిసిఐ రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హిమా వర్షిని





మాట్లాడుతూ మన తాత ముత్తాతలు ఎంతో శ్రద్ధతో సమగ్ర పోషకాలను అందించి నేల ఆరోగ్యాన్ని కాపాడారని చెప్పారు. ప్రస్తుతం కొంత మంది రైతులు మాత్రం రసాయనిక ఎరువులు , క్రిమి సంహారకలు అధికంగా వినియోగించి భూమిలోని సేంద్రీయ కర్బన పదార్థం లేకుండా చేస్తున్నా రని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు, ఈటిఎల్ ఆధా రంగానే పురుగు మందుల పిచికారి చేయాలన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ఆచరించి వర్మి కంపోస్టును వాడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కందికట్ల స్కైలాబ్ బాబు, జలగం సుజాత, జాటోత్ బద్రు నాయక్, వెంకటలక్ష్మీ, కోమల తదితరులు పాల్గొన్నారు.



## భారత సంస్కృతికి ప్రతీక కుస్తీ


### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### ఉత్సాహంగా రెజ్లింగ్ పోటీలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్: మన దేశ వారసత్వ సాంప్రదాయానికి ప్రతీక కుస్తీ క్రీడ అని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ -20 రాష్ట్రస్థాయి బాలబాలికల రెజ్లింగ్ పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శక్తియుక్తుల మేళవింపుతో కూడిన క్రీడ రెజ్లింగ్ రాణించాలంటే ప్రణాళిక బద్ధంగా శ్రమించాలన్నారు. శారీరక దృఢత్వానికి ప్రతీక ఈ క్రీడ అన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగరవేస్తున్న అంతర్జాతీయ రెజ్లర్ల స్ఫూర్తితో మన జిల్లా రాష్ట్ర క్రీడాకారులు విజయకేతనం ఎగరవేయాలన్నారు. జిల్లాలో ప్రతిభావంతులైన రెజ్లర్లకు కొదవలేదని వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. అనంతరం ప్రస్తుత పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అండర్ 15 లో విజేత లుగా నిలిచిన క్రీడాకారులకు ఆమె సర్టిఫికెట్లను అందజేసి మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా క్రీడల అధికారి జి .అశోక్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, కోశాధికారి వై.సుధాకర్, వివిధ జిల్లాల రెజ్లింగ్ సంఘాల బాధ్యులు జైపాల్, సాయిలు, శ్రీనివాస్, రాజేందర్, సతీష్, రాజు, వంశీకృష్ణలు పాల్గొన్నారు.

## తండ్రికి తల కొరివి పెట్టిన కూతురు...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): తండ్రికి కన్న కూతురు తల కొరివి పెట్టిన సంఘటన మండలంలోని భోజేర్వు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన లింగాల తిరుపతయ్య(70) అనారోగ్యంతో మృతి చెందాడు. అతనికి కుమారులు ఎవరూ లేరు. ఇద్దరు కూతుళ్ళే. చిన్న కూతురు శోభ తండ్రికి తలకొరివి పెట్టి కుమారుడు లేని లోటును తీర్చింది. తండ్రికి కూతురు తల కొరివి పెట్టిన సంఘటనను చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు.



## పరకాల ఎస్సైచ్ఓగా అబ్బయ్య



పరకాల, ఫిబ్రవరి 08, సూర్య న్యూస్ : పరకాల ఎస్హెచ్ఓ గా ఎం. అబ్బయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. కమి షనరేట్ పరిధిలో జరిగిన బదిలీలో భాగంగా పరకాల కాక తీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ నుండి బదిలీ పై వచ్చిన ఎం. అబ్బయ్య గురువారం పరకాల ఎస్హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పరకాల ఏసిపి కిషోర్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## దళితుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి



పరకాల, ఫిబ్రవరి 08 : పరకాల నియోజకవర్గ దళితుల ఆత్మీయ సమ్మేళనం ను విజయవంతం చేయాలని మాజీ కౌన్సిలర్ బొచ్చు దిలీప్ పిలుపు నిచ్చారు. గురువారం ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ను బొచ్చు దిలీప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు ఉండి దళితులకు కేటాయించిన ఎస్సీ కార్పొరేషన్ నిధులను ప్రక్క త్రోవ మళ్లించడం జరిగిందన్నారు. దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదని చెప్పారు. ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు న్యాయం చేయడానికి ముందుకు వస్తుంటే బీఆర్ఎస్ నాయకులు కుట్ర పూరిత రాజకీయలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా దళితులందరు ఐక్యం ఉండి మన సమస్యల కోసం పోరాటం చేద్దామని దళిత హక్కుల ను సాధించుకుంటామని అన్నారు. దళిత సామాజిక మేధావులు, దళిత తెలంగాణ ఉద్యమ కారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో బొచ్చు చిన్న, శంకర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పర్వతగిరి, ఫిబ్రవరి 08, సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని దౌలత్ నగర్ గ్రామానికి చెందిన కొలిపాక రా జన్న ఇటీవల మృతి చెందగా గురువారం పర్వతగిరి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు నీరటి వెంకన్న, ఉపాధ్యక్షులు కొండా వెంకన్న, కార్యదర్శి రావుల రాజుల ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి 20 వేల ఆర్థిక సహాయం అందచేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అంబటి కుమార్, రమేష్, కొప్పు రాజు, నీరటి సంపత్, మొగిలి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కి ఎంపికైన విద్యార్థులు





చిట్యాల, ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సాద సంజయ్, 9వ తరగతి చదువుతున్న సరిగొమ్ముల హర్ష, ఎనిమిదో తరగతి చదువుతున్న సాద సునీల్ టాలెంట్ టెస్ట్ కి ఎంపికైనారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి టాలెంట్ టెస్ట్ కి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘుపతి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి, మండల జిల్లా స్థాయిలో ప్రతిభ ను ప్రదర్శించి, రాష్ట్రస్థాయికి ఎంపిక కావటం అభినందనీయమన్నారు. మిగతా విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు శనిగరపు భద్రయ్య, బొమ్మ రాజమౌళి, శంకర్, రాం నారాయణ, సదయ్య, ఉస్మాన్ అలీ, సరళ, విజయలక్ష్మి, కల్పన, నీలిమ, సుజాత, రాజు, బుజ్జమ్మ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన సాంప్రదాయాల ప్రకారం మేడారం మహా జాతరను

# అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తాడువాయి ఫిబ్రవరి 8 మెజర్ న్యూస్: సూర్య గిరిజన సాంప్రదాయాల ప్రకారం మేడారం మహా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం మేడారంలోని హరిత హోటల్ సమావేశ మందిరం లో మీడియా ప్రతినిధులతో ' మీడియా ఇంట రాక్షన్ ' కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా రద్దీ ప్రాంతాలలో గిరిజన ప్రత్యేక పెయింటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. జాతరలో నిరంతరం పారిశుధ్య పనులు జరిగిన నాలుగువేల మంది పారిశుధ్య కార్మికులను అందుబాటులో ఉంచామని వీరితోపాటు ఐటిసి, సింగరేణి, సంస్థల ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక యంత్రాల ద్వారా కూడా పారిశుధ్య పనులు చేయడం జరుగుతుందని తెలిపారు.యానిమల్ కంపోజ్, టాయిలెట్ వేస్టేజ్ ప్రాసెసింగ్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామ ని జాతర లో వేస్టేజ్ గల్ఫర్స్ సంఖ్య పెంచామని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో 14 క్లస్టర్,279 యూనిట్స్ ద్వారా 5,532 టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని నూతనంగా 230 కొత్త బోర్ వెల్స్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జంపన్న వాగు లోతట్టు ప్రాంతాలలో రద్దీ ప్రదేశాలలో గజ ఈతగాలను ఏర్పాటు చేశామని,జాతర సమయంలో 14 –16 తేదీన లక్నవరం సరస్సు నుంచి నీటిని విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.జాతరకు వచ్చే భక్తులకు వైద్యశాఖ నుంచి 30 ప్రత్యేక హెల్త్ క్యాంప్స్ అంబులెన్స్ ను ఏర్పాటు చేశామని ఆర్టీసీ మహిళ సిబ్బందికి టికెట్ కౌంటర్స్ వద్ద ప్రత్యేక వసతి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని జాతరకు వచ్చే భక్తులకు 6000 బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జాతరలో 14 వేల మంది పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరలో ప్రత్యేక ప్రణాళికల ద్వారా ట్రాఫిక్ , క్రైమ్,భక్తుల రద్దీ కంట్రోల్ చేయడం జరిగింది అన్నారు.వనదేవతలను తీసుకొచ్చే సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని రోప్ పార్టీ ద్వారా దేవతల ప్రతిష్టకు భంగం కలగకుండా క్రౌడ్ కంట్రోల్ చేయడానికి ప్రత్యేక టెక్నాలజీ ఉపయోగిస్తున్నామనిజాతరలో 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలిస్తామని, వీఐపీ,వీవీఐపీల దర్శనం వల్ల సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూస్తామని జాతరకు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిషెట్టి సంకీర్త్ , దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద

# అక్రమ కట్టడాలు



పర్వతగిరి, ఫిబ్రవరి 8 , సూర్య న్యూస్: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం జమాల్ పురం శివారులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు నిర్వహించారు. వరంగల్ నుంచి అన్నారం వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ దగ్గరలో బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 29 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసింది. కాగా కొద్ది రోజుల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు మెయిన్ రోడ్డు ఆనుకొని ఎటువంటి అనుమతులు లేకుండా ఓ వ్యక్తి ఏకంగా ఒక రూమును నిర్మించి షట్టర్ను సైతం బిగించాడు. దీంతోపాటు లోపలి వైపు ఉన్న లబ్ధిదారులు సైతం వారి ఇండ్లకు అనుకుని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అదనపు గదులను నిర్మించుకున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత ఆఫీసర్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నా రు. ఈ విషయమై స్థానిక సెక్రటరీ శ్వేతను వివరణ కోరగా... ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు బిజీగా ఉన్నామని, తర్వాత నా దృష్టికి రావడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అక్రమ నిర్మాణం చేపట్టిన ఐదుగురి లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. పై ఆఫీసర్లతో మాట్లాడి వారిపై తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.


## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ సైన్స్ పోటీలకు ఎంపికైన లింగాపురం విద్యార్థి

### సైకిల్‌కు బహుళ సాధక ట్రాలి ప్రాజెక్టు తయారీ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి ఇమ్మడి విగ్నేష్ కుమార్ తన సృజనాత్మకతతో వినూత్నంగా రూపొందించిన సైకిల్ కు బహుళ సాధక ట్రాలి అనే ప్రాజెక్టు జిల్లా స్థాయి ఇన్స్పైర్ సైన్స్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. విగ్నేష్ ఈ పరికరాన్ని తన పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పరమేశ్వర్ అనే గైడ్ టీచర్ మార్గనిర్దేశనంలో రూపొందించాడు. నేషనల్ ఇన్నో వేషన్ ఫౌండేషన్ వారు ఇట్టి పరికరమును రాష్ట్రస్థాయిలో పాల్గొనుటకు ఎంపిక చేశారు. ఇట్టి ఫలితాలను జిల్లా విద్యాధి కారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ గురువారం విడుదల చేశారు. విగ్నేష్ కుమార్ రూపొందించిన ట్రాలీని సైకిల్ కి బిగించి పాఠశాల అవసరాలకు అనగా బియ్యం బస్తాలు, లైబ్రరీ పుస్తకాలు, హరితహారం మొక్కలు, చెత్త బుట్టలు లాంటి ఇతర వస్తువులను రవాణా చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయు లు అబ్దుల్ సలీం, పాఠశాల ఉపాధ్యాయులు, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి విగ్నేష్ కుమార్, గైడ్ టీచర్ పరమేశ్వర్ లను అభినందించారు.





# హనుమకొండ జిల్లా ఓటర్లు సంఖ్య 5లక్షల 4 వేల 64



**పరకాల నియోజకవర్గంలో 2లక్షల 22 వేల 226 మంది ఓటర్లు**

**వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 2లక్షల 81 వేల 798 మంది ఓటర్లు**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా లో 5లక్షల 4వేల 64 మంది ఓటర్లు ఉన్నారని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ హనుమకొండ జిల్లాకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడుదల చేశారు. జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తుది ఓటర్ జాబితా ప్రచురణ పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కు సంబంధించిన తుది ఓటర్ల జాబితా ప్రచురణ, ఓటర్ల వివరాలతో కూడిన సీడీలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలోని రెండు నియోజకవర్గాలైన పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలలో 5లక్షల 4వేల 64 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఇందులో పరకాల నియోజకవర్గంలో 2లక్షల 22 వేల 266 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 2లక్షల 81 వేల 798 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జాబితాలో ఎన్నారై సర్వీస్ ఓటర్లు జిల్లాలో 221 మంది ఉన్నారని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో 7 లక్షల 11 వేల 620 మంది జనాభా ఉన్నారని అన్నారు. జిల్లాలో 18–19 ఏళ్ల వయ స్సు ఉన్న ఓటర్లు 11807 ఉన్నారని , 20–29 ఏళ్ల యవస్సు వారు 94058, 30–39 ఏళ్ల వయస్సు వారు 119733, 40–49 ఏళ్ల వయస్సు ఉన్న వారు ఓటర్లు 111972, 50–59 ఏళ్ల వయస్సు కలిగిన వారు 80402 మంది , 60–69 ఏళ్ల వయస్సు కలిగిన వారు 50084 మంది , 70–79 ఏళ్ల వయస్సు ఉన్న ఓటర్లు 26925, 80 ఏళ్ల వయస్సు పై బడిన ఓటర్లు 9083 ఉన్నా రని మొత్తంగా 5లక్షల 4వేల 64 మంది ఉన్నారని వెల్లడించారు. సమావేశంలో డిఆర్ఓ వైవి గణేష్, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ ఎవిఎన్ ప్రసాద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈవి శ్రీనివాసరావు, రావు అమరేందర్ రెడ్డి, ప్రవీణ్, శ్యాంకుమార్, సయ్యద్ ఫైజుల్లా , ప్రభాకర్ రెడ్డి, రజనీకాంత్ , మణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు రక్షణ కల్పించాలి



## చైల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధిక మిషన్ శక్తి ఇంచార్జీ కో ఆర్డినేటర్ అనూష

మహా ముత్తారం ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బోర్ల గూడెం గ్రామంలో గురువారంజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహా ముత్తారం మండలంలోని బోర్ల గూడెం అప్పర్ ప్రైమర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైల్ ప్రాజెక్టు డెవలప్మెంట్ ఆఫీసర్ రాధిక మరియు మహిళా సాధికారిక కేంద్రం ఇన్చార్జి కోఆర్డినేటర్ అనుష మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బేటి బచావో బేటి పడావో నినాదంతో బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతపై ప్రజలకు అవగాహనను పెంపొందించి, బాలికలకు చట్టపరమైన హక్కులను, నాణ్యమైన విద్య, వైద్యం, పోషకాహారాన్ని అందేలా చూడాలని అలాగే.18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయిలకు, 21 సంవత్సరాలు అబ్బాయిలకు నిండకుండా వివాహం చేయరాదని బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చట్టరీత్యా నేరమని తెలిపారు అలాగే 1098,14567 టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి వివరించారు ఈ సందర్భంగా సఖి కేంద్రం కేస్ వర్కర్ సరిత మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి 181 టోల్ ఫ్రీ నెంబర్ ని మహిళలు ఆపద సమయంలో ఉపయోగించుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఐసిడిఎస్ సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అప్పర్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రామ్ సింగ్ , మండల నీతి అయోగ్ ఇంచార్జి పృథ్విరాజ్ ,అకౌంటెంట్ సురేష్, అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్ మంజూరు చేయాలి

## ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి

టేకుమట్ల ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డప్పులు కొట్టే, చెప్పులు కుట్టే వృత్తుదారులకు పింఛన్ మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల రాము మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య లు హాజరై చలో హైదరాబాద్ పోరుగర్జన కరపత్రాన్నివిడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అనాదిగా మాదిగలు డప్పులు కొట్టుట, చెప్పులు కుట్టే వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారని, మిగతా కులవృత్తులైన గీత కార్మికులు, చేనేత కార్మికులకు, మత్స్యకారులకు పింఛను ఇచ్చినట్లుగానే మాదిగ కులానికి చెందిన వృత్తిదారులకు కూడా పింఛన్ మంజూరు చేయాలని ఈనెల 29న హైదరాబాదులో జరిగే పోరుగర్జన మహాసభ ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పోరు గర్జన మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి



మాదిగ, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల నాయకులు అంబాల సారయ్య మాదిగ, మెరుగు రాజేష్ మాదిగ, సంఘీ రాజు మాదిగ, మారేపల్లి రాయ కొమురు, సముద్రాల సరోత్తం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అనుమతి లేకుండా శివాలయంలో అక్రమ నిర్మాణం...!



## కంది గోపాల్ రెడ్డి పై తగిన చర్యలు తీసుకోవాలి

## తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామపంచాయతీ అనుమతి లేకుండా చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో అక్రమ కట్టడాన్ని చేపడుతున్నారని వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయాలని చెన్నారావుపేట గ్రామస్తులు కుండె కుమారస్వామి, తోట రాముడు, గట్ల రాంబాబు, లక్క కుమారస్వామి, కేతిడి జైపాల్ రెడ్డి, కుండె రవి, మహమ్మద్ వసీం అక్రమ్, తదితరులు డిమాండ్ చేశారు. గురువారం చెన్నారావుపేట గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసిల్దార్ ఫణి కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ లకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారావుపేట గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న శ్రీ సిద్దేశ్వర ఆలయం ప్రాంగణంలో కంది గోపాల్ రెడ్డి అనే వ్యక్తి గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నాడన్నారు.తన వ్యక్తిగత పేరు ప్రాఖ్యాతల కోసం అక్రమ నిర్మాణ పనులను చేపట్టడం తగదన్నారు. గ్రామంలో ఇప్పటికే హనుమాన్ గుడి ఉన్నప్పటికి మరో హనుమాన్ గుడిని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో నిర్మించడానికి అతనికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన శ్రీ సిద్దేశ్వర ఆలయంలో అక్రమ కట్టడాన్ని నిలిపివేసి గ్రామపంచాయతీ స్థలాన్ని పరిరక్షించాలని వారు కోరారు. అలాగే అక్రమ కట్టడాన్ని చేపడుతున్న కంది గోపాల్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# బదిలీలు,ప్రమోషన్లపై స్పష్టత నివ్వాలి



మహాదేవపూర్. ఫిబ్రవరి 8. మేజర్ న్యూస్ సూర్య: ఉద్యోగం బది లీలు ప్రమోషన్ల లపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని పి.అర్.టి.యు. తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు మహాదేవ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి.ఆర్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పసుల. శంకర్ నేత ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల అత్యవసర సమావేశం నిర్వ హించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలపై ప్రభుత్వ నిర్ణయం వెల్లడించాకే బదిలీల పక్రియ కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పుకార్లను ఉపాధ్యా యులు ఎవరు నమ్మవద్దనిఅన్నారు.ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రభుత్వం కాబట్టి మన ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల సానుకూల వైఖరి కలిగి ఉన్నదని ప్రభుత్వం ఖచ్చితంగా అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణ యం తీసుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.రానున్నవి పరీక్షల సమయం కావున పదవ తరగతి వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు తీసుకొచ్చి, జిల్లాను మొదటి స్థానంలో ఉండేలా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా భాధ్యులు ఈ.శరత్, అశోక్ అనిల్, మల్లేశం, కోటేశ్వర్ శ్యామ్,శ్రీపాల్, కుమారస్వామి,సాగర్ పాల్గొన్నారు

# పంట నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి



జనగామ ప్రతినిధి ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ (సూర్య): పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి గువ్వల రవియాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రం లో వడగండ్ల వర్షాలకు నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని చేస్తున్న రిలే నిరాహారదీక్షలు నాలుగవ రోజు కు చేరుకున్నాయి. ఈ దీక్ష కు సంఘీబావం తెలిపిన ఏం ఎస్ పి జిల్లా నాయకులు గువ్వల రవి గారు మాట్లాడుతూ జనగామ జిల్లా లో నలభై రెండు వేల ఎకరాలలో పంట నష్టం జరిగినది అని అధికారులు లెక్కలు తీసి రెండు రోజుల లో నష్ట పరిహారం వస్తుంది అని చెప్పి నేటి కి పది నెలలు గడిచిపోయాయి కానీ రైతుల ఖాతా ల లో డబ్బులు జమ కాలేదు అని అన్నారు. ప్రభుత్వం అన్ని పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు మరియు కరుణాకర్ చేస్తున్న రిలే నిరాహారదీక్షల కు సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో చెరుకూరి సత్యనారాయణ, మినాలపురం జెలెందర్,కర్ల ఏలెందర్ రెడ్డి,యాసారపు రామచంద్రం, ఉడుతల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల, వేటకువెళ్లి, మత్స్యకారుడు మృతి





మృత్తిడి ఫైల్ ఫోటో ఈ రబోయిన స్వామి

కొత్తగూడ, ఫిబ్రవరి 08(మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండలం పోగుల్లపల్లి గ్రామానికి చెందిన ఈరబోయిన స్వామి (65) మొండ్రాయి గూడెం శివారిలో గల పాకాల చెరువులో చాపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చాపలు పట్టే వల చుట్టుకొని మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రోజులాగే ఈరబోయిన స్వామి చేపలు పట్టాడానికి వెళ్లి కాళ్ళకు చేతులకు వల చుట్టుకోవడంతో చెరువులో మునిగి చనిపోవడం జరిగింది. స్వామికి భార్య సాంబలక్ష్మి,కూతురు, కుమారుడు,ఉన్నారు, కుమారుడు,రాజు ఫిర్యాదు మేరకు కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయనినది.

## ఆపదలో అపన్న హస్తం అందించిన ఎమ్మెల్యే జిఎస్సార్



టేకుమట్ల ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ తండ్రి మారేపల్లి రాజయ్య ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టు విరిగి మీద పడడంతో తలకు బలమైన గాయం తో పాటు మెడ ఎముక బొక్కలు విరిగాయని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లి నిమ్స్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హైదరాబాద్ మెన్స్ లో చికిత్స పొందుతున్న మారపల్లి రాజయ్య ఆరోగ్య పరిస్థితిని వారి కుమారుడైన మారేపల్లి మల్లేష్, చంద్రమౌళిలను అడిగి తెలుసుకున్నాడు. వైద్య పరీక్షలకు, ఆపరేషన్కు డబ్బులు పెద్ద మొత్తంలో అవసరమున్నందున శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తక్షణమే మురుగైన వైద్యం చేయించడం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మారేపల్లి మల్లేష్ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన మారేపల్లి రాజయ్య వైద్య పరీక్షల నిమిత్తం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి ఆపన్న హస్తము అందించినట్లుగా మల్లేష్ కుటుంబ సభ్యులు భావించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ శోభారాణి వర్ధంతి వేడుకలు



హనుమకొండ టౌన్ ఫిబ్రవరి 08 మేజర్ న్యూస్ సూర్య: ప్రశ్నించే గొంతుక డాక్టర్ కందాల శోభారాణి ప్రధమ వర్ధంతిని టి.జి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా,,చిర్ర రాజు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. శోభారాణి ప్రధమ వర్ధంతి యాది సభలో టిజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, కాకతీయ యూనివర్సిటీ టీచింగ్ విభాగం అసిస్టెంట్ రిజిస్టార్ అశోక్ బాబుతో కలిసి విద్యారణ్యపురి కాలనీలో స్మరించుకుంటూ..ఆమె చిత్రపటా నికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో శోభారాణి భర్త రమేష్, మానవ హక్కుల నాయకులు, సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు చదువుతో పాటు

# మేధోశక్తిని పెంపొందించుకోవాలి

### శ్రీనివాస రామనుజాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

### విద్యార్థులకు పాఠాలను బోధించిన కలెక్టర్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి08 మేజర్ న్యూస్: విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు మీదోశక్తి పెంపొందించుకొని కల్పన చావ్లా, శ్రీనివాస రామనుజాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు గణితం,ఫిజిక్స్, ఇంగ్లీషు పాఠాలు బోధించారు ఈ సందర్భంగా విద్యార్థుల తో





కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత చదువుల తో పాటు నాలెడ్జ్ చాల ముఖ్యమని ఇందుకనుగుణంగా విద్యార్థులు మేదోశక్తిని పెంపొందించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లా కూ, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే హోదాలో ఉండాలన్నారు మార్చి నెలలో 10వ తరగతి పరీక్షలు ఉన్నాయని విద్యార్థులు ఏ ఏ సబ్జెక్టులో వెనకబడి ఉన్నారో వారికి ప్రత్యేక క్లాసులు నిర్వహించి 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు ఎన్ని డిగ్రీలు చేసి ఉన్నత చదువులు అభ్యసించిన గణితం,సైన్స్, జనరల్ నాలెడ్జ్ ఇంగ్లీష్ ఈ నాలుగు అంశాలు ప్రతీ సబ్జెక్టులో ఉంటాయని ఈ నాలుగు అంశాలలో పట్టుసాధిస్తే ప్రతి విజయం మీ వెంటే ఉంటుందని కలెక్టర్ అన్నారు ఈ సందర్భంగా విద్యార్థుల మేదోశక్తిని పరీక్షించడానికి బోర్డు పై విద్యార్థుల కు పాఠాలు బోధించారు ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాంకుమార్,సెక్టోరియల్ ఆఫీసర్ కిషన్ రావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలి

### ములుగు జిల్లా వైద్యాధికారి అప్పయ్య

తాడువాయి ఫిబ్రవరి 8 మెజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మల మహా జాతరకు వచ్చే భక్తులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. గురు వారం మేడారం లో ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ముందస్తు జాతర ఉచిత వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మేడారంలో వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ఆర్టీసీ బస్టాండ్, హరిత హోటల్,జంపన్న వాగు, టిటిడి కళ్యాణ మండపంలోని వైద్య శిబిరాలను తనిఖీ నిర్వహించారు. ఇప్పటివరకు 3750 మందికి ఓపి, 42 మందికి ఇన్ పేషెంట్లుగా వైద్యం అందించరాని తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్ని సందర్శించి అక్కడ తాత్కాలిక ఆపరేషన్ థియేటర్ ను ఏర్పాటుచేసే పరికరాలను గదిని పరిశీలించి వైద్య అధికారి డాక్టర్ రణధీరుకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అనిత,చాముండేశ్వరి,నరహరి,నాగన్వేష్,ఫార్మసిస్ట్ స్వామి, డి పి ఎం ఓ సంజీవరావు, హెల్త్ అసిస్టెంట్స్ ఖలీల్, తిరుపతయ్య,




రొయ్యూరు వెంకటాపూర్ ములుగు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతలకు చందన సుగంధ మాలలు,పట్టు వస్త్రాలు

### మంత్రి సీతక్క చేతుల మీదగా వనదేవతలకు బహుకరణ

### జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి

తాడ్వాయి ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ కుంభ మేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మలకు కేరళ రాష్ట్రం నుండి ప్రత్యేకంగా తయారు చేయించి తెప్పించిన చందన మాలలు సుగంధ హారాలు, పట్టు వస్త్రాలను రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదగా త్వరలో బహుకరించనున్నట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి తెలిపారు.గురువారం ఉదయం ఆయన వనదేవతలను కుటుంబ సమేతంగా దర్శించుకుని ముందస్తు మొక్కులు చెల్లించుకున్నారు. నిలువెత్తు తులాభారం బంగారం (బెల్లం),నూతన వస్త్రాలను సమర్పించారు. దేవాదాయశాఖ అధికారులు ఆయనకు తీర్థ ప్రసాదాలను సాంబశివరెడ్డి దంపతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనదేవతలను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన మేడారం జాతరకి తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా సహా ప్రపంచ నలుమూలల నుండి కోటి మందికి పైగా భక్తులు



వస్తారని ఆయన అన్నారు.ఇంతటి విశిష్టత ఉన్న మేడారం వన దేవతలకు కేరళ రాష్ట్రం నుండి సుగంధ హస్త కళాకారులతో ప్రత్యేకంగా రూపొందించిన సుగంధ హారాలు, చందన మాలలు, పట్టు వస్త్రాలను జాతర సమయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదగా వనదేవతలకు బహుకరించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు నేలపట్ల శేషారెడ్డి,చెట్టుపల్లి తిరుపతిరావు, కార్యాలయ సిబ్బంది జడ్డి పూర్ణ ప్రసాద్, పసుపులేటి కార్తీక్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.